పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

కందుకూరు, సెప్టెంబర్ 26 : పౌష్టికాహారం తీసుకుంటేనే తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ శాంతిశ్రీ, ఎంపీడీఓ సరిత తెలిపారు. మండలంలోని లేమూరు గ్రామ పంచాయతీ సెక్టార్‌లో పోషణ అభియాన్‌లో భాగంగా పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పోషకాహారం ఎంతో అవసరమని వాటి ప్రాముఖ్యతను వివరించారు. గుడ్డు,పాలు తాజా ఆకుకూరలు తీసుకోవడం వల్ల శరీరానికి అధిక పోషకాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో లేమూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ స్వరూప, అంగన్‌వాడీ సూపర్ వైజర్ శ్రీలత, అంగన్‌వాడీ టీచర్లు, శైలజ, బాలమణి, స్వరూప, శమంత, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది, ప్రభుత్వ పాఠశాల టీచర్లు, విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

గోశాలలు ఏర్పాటు చేయాలి

కాచిగూడ,సెప్టెంబర్ 26: దేశ వ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు అనుబంధంగా గోశాలలు ఏర్పాటు చేయాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ అన్నారు.షిర్డీ సాయిబాబా సేవా సమాజ్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో గురువారం గోవులకు పశుగ్రాసం అందజేశారు. కుచ్చిగూడ ఫెడరేషన్ కార్యాలయంలో గౌరవ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ.. దేవుళ్లకు పెడుతున్న నైవేధ్యాలు,లడ్డూలు,ప్రసాదాలు కల్తీ అవుతున్న ఘటనలు వెలుగులోకి వస్తుండటంతో భక్తులు ప్రసాదాలు తీసుకోవాలంటేనే భయపడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రేమ్‌చంద్‌మునోద్, మంజులా మునోద్, విక్రమ్ చాండక్, రాంకోటేశ్వర్ రావు,చాకిరాజు, కోటిరాజు, ఆశీన్ సోని, ద్వారక పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాటం యువతకు స్ఫూర్తి

● ఘనంగా తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

చంపాపేట, సెప్టెంబర్ 26 : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తిదాయకమని బీఆర్ఎస్ చంపాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక ఉమామహేశ్వర్ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని చంపాపేట ప్రైమరీ స్కూల్ ఆవరణలోని అమె విగ్రహం వద్ద ఉద్యమకారులు ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. బాంచన్ దొరా కాల్మొక్తా అనే రోజుల్లోనే ఐలమ్మ దొరల అరాచకత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారన్నారు. విస్నూరు దొర రామచంద్రారెడ్డిని ఎదురొడ్డి పోరాడిన గొప్ప పోరాట యోధురాలని కొనియాడారు. అమె పోరాట స్ఫూర్తితోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారని అన్నారు. ఐలమ్మ పోరాటాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరవబోరని అన్నారు.

ఐలమ్మ జీవిత చరిత్రను నేటి తరం తెలుసుకోవాలి..

మన్సూరాబాద్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను నేటి తరం తెలుసుకోవాలని పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా సూచించారు. గురువారం నాగోల్ చౌరస్తాలో నిర్వహించిన ఐలమ్మ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి కృష్ణ, చుక్కయ్య, రవీంద్రచారి, రమేశ్, శ్రీకాంత్, వినయ్, కార్తిక్, చైతన్య, సంజీవ, మల్లేశ్, శ్రీనివాస్, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ తెగువ ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి

ఆర్కేపురం: చాకలి ఐలమ్మ చూపిన తెగువ తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తి అని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతిని ఆర్కేపురం డివిజన్ రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అరవింద్‌శర్మ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గణేశ్, రమేశ్, జ్ఞానేశ్వర్‌యాదవ్, యాదవరెడ్డి, ఎల్లన్న, కళ్యాణ్, లింగస్వామిగౌడ్, మహేందర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో..

ఐలమ్మ జయంతిని సరూర్‌నగర్ రజక సంఘం అధ్యక్షుడు రేవల్లి దత్తాత్రేయ ఆధ్వర్యంలో సరూర్‌నగర్ చౌడీ వద్ద ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మాలల ఐక్యవేదిక అధ్యక్షుడు బేర బాలకిషన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేందర్‌యాదవ్ పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో పగడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

కందుకూరు : చాకలి ఐలమ్మ పోరాట పటిమను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం కందుకూరులో హైదరాబాద్–శ్రీశైలం హైవేపై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పెంబర్తి శ్రీనివాస్, కానుగుల బాబూజీ, లక్ష్మ చండీశ్వర్, చాకలి నారయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేఆర్ భవనం వద్ద..

చాకలి ఐలమ్మ జయంతిని బీజేఆర్ భవనం వద్ద పెద్దపూర సైదులు ఆధ్వర్యంలో నిర్వహించారు. టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి యువత వీర వనిత ఐలమ్మ అడుగుజాడల్లో నడవాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ చూపిన ధైర్యసాహసాలు ప్రజల్లో స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లచ్చానాయక్, రాణాప్రతాప్‌రెడ్డి, ఢిల్లి శ్రీధర్ ముదిరాజ్, ప్రశాంత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, అజీజ్, విష్ణువర్ధన్‌రెడ్డి, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేటలో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగోల్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ వైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఆర్కేపురం డివిజన్‌లో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ముకుంట్ల అరవింద్‌శర్మ తదితరులు

ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, చిలుక ఉపేందర్‌రెడ్డి

కందుకూరులో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీటీసీ జంగారెడ్డి తదితరులు

చింతలూరు ఆయుర్వేద నిలయాన్ని సందర్శించిన ఆయుష్ అధికారులు

చింతలూరు ఆయుర్వేద నిలయాన్ని సందర్శించిన హైదరాబాద్ ఆయుష్ అధికారులు

సైదాబాద్, సెప్టెంబర్ 26 : ఆయుష్‌కు సంబంధించిన అరుదైన పుస్తకాలు, మ్యూజియం కళాఖండాల సేకరణలో భాగంగా గురువారం గడ్డిఅన్నారంలోని కేంద్రీయ ఆయుర్వేద విజ్ఞాన పరిశోధన పరిషత్ సంస్థ(ఆయుష్) అధికారులు ఈస్ట్ గోదావరి జిల్లాలోని చింతలూరు ఆయుర్వేద నిలయాన్ని సందర్శించారు. ఆయుష్ సంస్థ ఇన్‌చార్జి డైరెక్టర్ జీపీ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు చింతలూరిలోని శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద నిలయంలో ఆయుర్వేద పుస్తకాలను శోధించారు. యోగ రత్నాకరం, ఆయుర్వేద ఔషధ సేవన విజ్ఞానం, మునిబావ బోధిని, గధ నిగ్రహం, యునాని గంధ్రాలు, యునాని వైద్య ధాతువృద్ధి, యునాని వైద్య దారుధ్య వృద్ధి బోధిని, యునాని వైద్య సంజీవని వంటి 250 అరుదైన ఆయుష్ గ్రంథాలు, రెండు వందల అరుదైన ఆయుష్ జర్నల్ సంచికలను గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా మ్యూజియం కోసం రెండు కల్వ యంత్రాలు, ఒక స్వయ పులియబెట్టిన బారెల్‌ను గుర్తించారు. అరుదైన పుస్తకాలను డిజిటలైజ్ చేసిన తర్వాత శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద నిలయం అధికారులకు తిరిగి అందజేస్తామని తెలిపారు. అమూల్యమైన గ్రంథాలను భద్రపర్చిన వెంకటేశ్వర ఆయుర్వేద నిలయం యాజమాన్యం డాక్టర్ డీవీ శ్రీరామ్మూర్తి, సుజన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్ లైబ్రేరియన్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలి

చెత్త సేకరణ కోసం పారిశుధ్య కార్మికులకు రిక్షాను అందజేస్తున్న రవిముదిరాజ్ తదితరులు

చంపాపేట, సెప్టెంబర్ 26 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని బీఆర్ఎస్ ఎల్బీనగర్ యువజన అధ్యక్షుడు రవిముదిరాజ్ అన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ అధికారులు చంపాపేట డివిజన్ అంజిరెడ్డికాలనీలో చెత్త సేకరణ కోసం రిక్షాను మంజూరు చేశారు. చెత్త రిక్షాను గురువారం జీహెచ్ఎంసీ కార్మికులకు అందజేసి మాట్లాడుతూ ప్రజలు చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, సందీప్, వెంకటేశ్వర్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే కార్పొరేషన్ ప్రగతి

జవహర్‌నగర్, సెప్టెంబర్ 26: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ ప్రగతి చెందిందని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ శాంతినగర్‌కాలనీలో గురువారం మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 5లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగన్నబాల్‌రాజ్, నాగభూషణం, మిట్టుయాదవ్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొత్తగూడ పంచాయతీ కార్యాలయంలో వైద్య సేవలందిస్తున్న సిబ్బంది

కందుకూరు, సెప్టెంబర్ 26 : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి సీహెచ్ఓ డాక్టర్ రవీందర్ తెలిపారు. మండలంలోని కొత్తగూడ గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. పంచాయతీ కార్మికులతోపాటు ప్రజలకు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.. వానకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి, హెచ్ఓ ఆర్చన, రఘురామ్, సూపర్‌వైజర్ అనిత, రేణుక, ప్రేమలత, ఆశ కార్యకర్త చీమల అనిత, పంచాయతీ, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

కందుకూరు, సెప్టెంబర్ 26 : గ్రామ పంచాయతీల్లో ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం మండల నూతన అధ్యక్షుడు బండి సత్తయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని 46 గ్రామాలకు చెందినన తాగునీటి సరఫరా సిబ్బంది గురువారం కందుకూరులో సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బండి సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా యాచారం అనిల్, ప్రధాన కార్యదర్శిగా కిశోర్, ప్రధాన కార్యదర్శిగా కుంచం బాల్‌రాజ్, కోశాధికారిగా మంద పెంటయ్య,సలహదారుడిగా భిక్షపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి సిబ్బంది వేతనాలను పెంచాలని కోరారు. టీఏ, డీఏ తోపాటు ఇతర అలవెన్సులు అందించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ తాగునీటి సరఫరా సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ బాలు పాటలు చిరస్థాయిగా నిలుస్తాయి..

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ఎస్.పి.బి సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో గాన గాంధర్వుడు, పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 4వ వర్ధంతిని పురస్కరించుకుని పలువురు గాయనీ గాయకులు బాలు పాటలతో స్వరార్చన చేసి ఘనంగా నివాళులర్పించారు. బాలు ఆలపించిన పాటలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలుస్తాయని నిర్వహకులు గోవింద్ ఆచార్య, చెన్ను హరేరాము అన్నారు. సంగీత దర్శకులు చరణ్‌అర్జున్, డేవిడ్ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, పి.రవికాంత్,విజయ్ పాల్గొన్నారు. యువ గాయకులు కృష్ణ చైతన్యతో పాటు పలువురు బాలు పాటలను ఆలపించి శ్రోతలను అలరించారు.

ఎంబీఏ దూరవిద్య పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి.రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్సీడీఈ) ద్వారా అందించే ఎంబీఏ కోర్సు పరీక్ష తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. సెమిస్టర్ వైస్ స్కీమ్ ఎంబీఏ మొదటి, రెండు, మూడు, నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, బ్యాక్‌లాగ్, ఇయర్‌వైస్ స్కీమ్ ఎంబీఏ అన్ని సంవత్సరాల బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి నిర్వహించనున్నట్లు గతంలోనే ప్రకటించామని గుర్తుచేశారు. పరీక్షలను అదేరోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, పరీక్షలు నిర్వహించే తేదీలను మార్చినట్లు చెప్పారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

వరిలో సమస్య రక్షణ చర్యల చేపట్టాలి

కీసర, సెప్టెంబర్ 26: వర్షాల వల్ల వరి పంటకు తెగుళ్లు వచ్చే అవకాశం ఉందని, సమస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి మాధవిలత రైతులకు సూచించారు.కీసరలోని రైతుల వరి పొలాలను గురువారం ఏవో మాధవిలత, ఏఈవోలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పంట పొట్ట దశలో ఉందని, ఎకరానికి 20 కేజీల యూరియా, పోటాషియం చల్లుకోవాలన్నారు. మొగి,అగ్గి తెగ్గులు నివారణకు ఎకరాకు ఒకలీటర్ 3 గ్రాముల కోరాజిన్, ఇసోపోథియోలిన్, 1.5 మీల్లీ లీటర్ల నీటిలో పిచికారీ చేయాలన్నారు. కాండం కుళ్లు తెగుళ్లకు హైక్సాకోనజోల్ 2ఎంఎల్ లేదా ప్రొపికొనజోల్ 1 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి 15 రోజుల్లో 2సార్లు పిలకలు కింద వరకు తడిచేలా పిచికారి చేయాలన్నారు. మెడవిరుపు తెగుళ్లకు సోప్రోథయోలేన్ 1.5మీల్లీలీటర్ల లేదా కాసుగామైసిన్ 2.5ఎంఎల్ లీటర్ నీటికి చొప్పున కలుపుకొని 10నుంచి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు పందన, రాజ్‌కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మూసీలో అక్రమ నిర్మాణాల గుర్తింపు

● రెవెన్యూ అధికారుల సర్వే, మార్కింగ్

● డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు పలు కుటుంబాల తరలింపు

మలక్‌పేట, సెప్టెంబర్ 26 : మూసీ సుందరీకరణ పేరుతో నదీ పరీవాహక ప్రాంతంలో ఉన్న అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం రెవెన్యూ అధికారులు గురువారం భారీ పోలీస్ బందోబస్తు నడుమ హిమాయత్‌నగర్, సైదాబాద్, అంబర్‌పేట, ఉప్పల్ రెవెన్యూ పరిధిలో సర్వే నిర్వహించారు. మూసీ రివర్ బోర్డు పరిధిలోని అక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేశారు. బాధితులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కేటాయించేందుకు ఆధార్‌కార్డ్, కరెంట్ బిల్లులను సేకరించి వివరాలను నమోదు చేశారు.

చాదర్‌ఘాట్‌లోని మూసానగర్, పాత మలక్‌పేట డివిజన్‌లోని శంకర్‌నగర్‌లో హిమాయత్‌నగర్ తహసీల్దార్ సంధ్యారాణి, ఆర్ఐలు, సర్వేయర్లు, సిబ్బందితో కలిసి సర్వే చేసి మండల పరిధిలో 225 అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించారు. మూసీ పరిధిలో 30 మీటర్ల వరకు ఉన్న అక్రమ నిర్మాణాలను గుర్తించారు. బాధితులకు పునరావాసం కల్పించిన తర్వాతే తరలింపు ఉంటుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ తెలిపారు. అదేవిధంగా మూసారాంబాగ్ డివిజన్ పరిధిలోని అజయ్ హట్స్, అంబేద్కర్‌నగర్ బస్తీ, సాయిలు హట్స్ బస్తీల్లో సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ సిబ్బందితో కలిసి సర్వే నిర్వహించారు. సాయిలు హట్స్‌లో 25, అంబేద్కర్ హట్స్‌లో 17, ఆదిజాంబవంతుని హట్స్, అజయ్ హట్స్‌ల్లో 26 ఇండ్లు మూసీ రివర్ బోర్డు పరిధిలో ఉన్నట్లు గుర్తించారు.

ఉప్పల్ రెవెన్యూ పరిధిలోని సాయిలు హట్స్‌లో రెండురోజుల క్రితం సర్వేచేసిన ఇన్‌చార్జి తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, అధికారులు 9 ఇండ్లు రివర్ బోర్డు పరిధిలో ఉన్నట్లు గుర్తించారు. గురువారం మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, మూసీ రివర్ ఫ్రంట్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్(ఎమ్మార్డీసీ) డిప్యూటీ కలెక్టర్ మాలతి సమక్షంలో తొమ్మిది కుటుంబాలకు వనస్థలిపురం రైతుబజార్ చౌరస్తా వద్దగల డబుల్ బెడ్రూమ్ ఇండ్ల సముదాయంలో వారికి ఇండ్లను కేటాయించి డీసీఎం వ్యాన్లలో సామగ్రితో సహా తరలించారు. స్పెషల్ ఆఫీసర్ రాజేశ్‌కుమార్, డీటీ కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ వెంకటగిరి, ఆర్ఐలు జగదీశ్, యూనిస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తపేట డివిజన్ భవానీనగర్ నుంచి 12 కుటుంబాల తరలింపు

చంపాపేట : ఉప్పల్ మండల పరిధిలోని శాలివాహననగర్, మారుతీనగర్, వినాయక నగర్‌ల్లో మూసీ నాలాను అనుకుని ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు నోటీసులు అందజేశారు. ఈ మేరకు గురువారం ఇండ్ల యజమానులకు అవగాహన కల్పించినట్లు ఉప్పల్ తహసీల్దార్ వాణిరెడ్డి తెలిపారు. అదేవిధంగా కొత్తపేట డివిజన్ పరిధి భవానీనగర్‌లోని 239 కుటుంబాలను గుర్తించి గురువారం 12 కుటుంబాలను వనస్థలిపురం డివిజన్ పరిధి న్యూ భవానీనగర్‌లో ఉన్న డబుల్ బెడ్రూమ్ ఇండ్లల్లోకి తరలించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ కలెక్టర్ మాలతి, డీసీ అంజనేయులు, కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూసారాంబాగ్ పరిధిలో పోలీస్ బందోబస్తు నడుమ సర్వే నిర్వహిస్తున్న అధికారులు

మూసారాంబాగ్ అంబేద్కర్‌నగర్ బస్తీ పక్కన రివర్ బోర్డు పరిధిలోని గోశాలలో మార్కింగ్ చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

నిర్మాణాలు అక్రమమైనా.. బాధితులకు పునరావాసం కల్పిస్తున్నాం..

మూసీ రివర్ బోర్డు పరిధి, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలన్నీ అక్రమమే. అయినప్పటికీ బాధితులకు పునరావాసం కల్పించాలనే సదుద్దేశంతో డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయిస్తున్నాం. ఇన్నాళ్లూ మురికి కూపాల్లో గడిపిన వారికి మంచి ప్రదేశంలో ఇండ్లు కేటాయించాం. పలు కుటుంబాలను డబుల్ బెడ్రూమ్ ఇండ్లల్లోకి తరలించాం.

– అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఎమ్మార్డీసీ డిప్యూటీ కలెక్టర్ మాలతి

కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం..

రజక సంఘం నాయకులు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 26: తెలంగాణ రజక జాతిని అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని రజక సంఘం నాయకులు పెద్దాపురం కుమారస్వామి ఆరోపించారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద గురువారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక కులానికి సంబంధించిన వ్యక్తిని ఉత్సవ కమిటీకి ప్రభుత్వం నియమించకపోవడాన్ని నిరసిస్తూ అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకు పోయి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని అధికారంగా నిర్వహించేలా కృషి చేశారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరవల్లి శంకర్‌ను చాకలి ఐలమ్మ ఉత్సవ కమిటీ చైర్మన్‌గా నియమించి రజక సంఘాలను, నాయకులను అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రజక ఉద్యమకారులను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘాల నేతలు మొగ్గ అనిల్, కె. సంపత్, దుబ్బాక రమేష్, అంజలి,రాధిక, అంజన్న, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపం వద్ద నిరసన తెలుపుతున్న రజకులు

ఉద్యమకారులకు 10 వేల పెన్షన్ ఇవ్వాలి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 26 :తెలంగాణ క్రిష్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమకారులకు రూ.10వేల చొప్పున పెన్షన్ చెల్లించాలని తెలంగాణ క్రిష్టియన్ జేఏసీ చైర్మన్ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ క్రిష్టియన్ జేఏసీ రాష్ట్రస్థాయి సదస్సులో రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రిష్టియన్ జేఏసీ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.12లక్షల ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ సదస్సులో జేఏసీసి కోచైర్మన్ సారయ్య,మాజీ ఏడీజీపీ బాబురావు, బిషప్ భాస్కర్, డాక్టర్ విద్యాకుమార్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

రామంతాపూర్, సెప్టెంబర్ 26: పెండింగ్‌లోన్న రూ.8500 కోట్ల స్కాలర్ షిప్స్‌ను, ఫీజురీయింబర్స్ నిధులు విడుదల చేయాలని కోరుతూ గురువారం యూఎస్ఎఫ్ఐ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల్ డివిజన్ మెఘా డిగ్రీ కాలేజీ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అ